www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 4 జులై 2023

చట్ట ప్రకారం సిసిఆర్‌సి కార్డులు అందించాలి

భీమవరం :సిసిఆర్‌సి చట్టప్రకారం గ్రామ వాలంటీర్లు, విఆర్‌ఒలు భూయజమానులతో మాట్లాడి కౌలుకార్డులు ఇవ్వాలని కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి శెట్టి రామాంజనేయులు కోరారు. కౌలురైతుల సమస్యలపై జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతికి కౌలురైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం కౌలురైతుల సంక్షేమానికి కౌలుగుర్తింపు కార్డులిస్తున్నామని చెబుతున్నా ఆచరణలో అమలు కావడంలేదని విమర్శించారు. భూయజమాని కౌలు ఒప్పందపత్రంపై సంతకం పెట్టకపోతే సిసిఆర్‌సి చట్టం ప్రకారం భూయజమానితో గ్రామ వాలంటీర్లు, విఆర్‌ఒలు మాట్లాడి కౌలురైతులకు క్రాప్ కల్టివేషన్ రైట్ సర్టిఫికెట్ (సిసిఆర్‌సి) ఇవ్వాలని చట్టంలో పేర్కొన్నారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలతో భూయజమానులు సంతకం పెట్టడం లేదని దీంతో నూటికి 30 మందికి కూడా కౌలుకార్డులు అందడంలేదనారు. ప్రభుత్వం ఇస్తున్న కౌలు కార్డుల్లో సగం గ్రామ రెవెన్యూ అధికారులు తిరిగి భూయజమానుల పేరునే బోగస్ కార్డులిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు కూసంపూడి సుబ్బరాజు పాల్గొన్నారు.

రాలని చినుకు.. అడుగంటుతున్న గోదారి

ఖరీఫ్ నారుమడులపై తీవ్రప్రభావం

మళ్లీ ఠారెత్తిస్తున్న ఎండలు

ఉమ్మడి జిల్లాలో 50 శాతం వరకూ నారుమడులు పూర్తి

గోదావరిలో అడుగంటిన నీటిప్రవాహాలు

సీలేరు జలాలలే ఆధారంగా ముందుకు

నారుమడులకు నీరందక అన్నదాత ఆందోళన

ఈసారైనా కౌలురైతులకు రుణాలిచ్చేనా..!



పశ్చిమలో నీరులేక ఎండుతున్న నారుమడి

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఖరీఫ్ సాగుకు వాతావరణం ఏ మాత్రమూ అనుకూలంగా ఉండటం లేదు. నైరుతి రుతుపవనాలు వచ్చినట్లే వచ్చి ముఖంచాటేశాయి. దీంతో వేసవి తరహాలో మళ్లీ ఎండలు ఠారెత్తిస్తున్నాయి. నారుమడులు వేస్తున్న రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఎండలకు మొలకలు మాడిపోయి నారుమడులు దెబ్బతింటున్నాయి. రెండు జిల్లాల్లో దాదాపు నాలుగు లక్షల ఎకరాల్లో రైతులు ఖరీఫ్ సాగుకు సన్నద్ధమయ్యారు. జూన్ ఒకటోతేదీన కాలువలకు సాగునీరు విడుదల చేసినప్పటికీ వడగాల్పుల కారణంగా రైతులు నారుమడుల వేసేందుకు వెనుకడుగు వేశారు. దీంతో ఖరీఫ్‌లో ముందస్తు సాగుపై నీలినీడలు కమ్ముకున్నాయి. నైరుతి రుతుపవనాల రాకతో జూన్ 20వ తేదీన జిల్లాలో వాతావరణం చల్లబడింది. పలుచోట్ల వర్షాలు పడటంతో రైతులు నారుమడులకు సిద్ధమయ్యారు. గడిచిన వారంరోజులుగా రెండు జిల్లాల్లోనూ రైతులు ముమ్మరంగా ఖరీఫ్ నారుమడులు వేస్తున్నారు. నాలుగు రోజులుగా వాతావరణంలో అనూహ్యామార్పులు చోటుచేసుకున్నాయి. చినుకు జాడలేకుండా పోయింది. మళ్లీ వేసవిని తలపించే విధంగా ఎండలు తీవ్రంగా ఉన్నాయి. దీంతో నారుమడులు వేసిన రైతులు మదనపడుతున్నారు. ఎండల తీవ్రతకు నారుడుల మొలకలు దెబ్బతింటున్నాయి. దీంతో రెండోసారి నారుమడుల వేయాల్సి వచ్చే పరిస్థితి ఏర్పడనుండటంతో రైతులు కలత చెందుతున్నారు. మరోసారి నారుమడి వేయాలంటే అదనపు పెట్టుబడి తప్పదని వారు లబోదిబోమంటున్నారు.

వర్షపు జాడలేదు.. గోదావరిలో నీళ్లులేవు..

పది రోజులుగా జిల్లాలో చినుకు జాడ లేకుండాపోయింది. అదే సమయంలో గోదావరిలో నీటిప్రవాహాలు భారీగా పడిపోయినట్లు చెబుతున్నారు. దీంతో నారుమడులకు నీరందకపోవడంతో మొలకలు దెబ్బతింటున్నాయి. దీంతో ఏంచేయాలో తెలీక రైతులు స్ప్రేయర్లతో నారుమడులను తడుపుతున్నారు. ప్రస్తుతం గోదావరిలో నీటిప్రవాహాలు భారీగా పడిపోవటంతో జిల్లాకు రావాల్సిన సాగునీరు రావడం లేదు. సీలేరు జలాలతో నెట్టుకొస్తున్నారు. సోమవారం నుంచి జిల్లాకు 4,250 క్యూసెక్కుల నీరు విడుదలవుతున్నట్లు ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుత ఎండల తీవ్రతకు ఈ నీరు ఏమాత్రమూ సరిపోవడం లేదు. పొలాలన్నీ బీటలు వారాయి. నారుమడులు వేసిన రైతులు పొలాలను దమ్ము చేసుకునేందుకు నీరులేక గందరగోళానికి గురవుతున్నారు. వర్షం కోసం రైతులు ఆకాశం వైపు ఆశగా చూస్తున్నారు. ఇప్పటి వరకూ 50 శాతం నారుమడులు పూర్తయ్యాయి. మిగిలిన నారుమడులు వేసేందుకు రైతులు జంకుతున్నారు. దీంతో ఖరీఫ్ సాగు మరింత ఆలస్యమయ్యే ప్రమాదం ఏర్పడింది.

కౌలురైతులకు పంటరుణాలిస్తారా?

రెండు జిల్లాల్లో వ్యవసాయ సాగులో 75 శాతం కౌలురైతులే సాగు చేస్తున్నారు. ఖరీఫ్ సాగు ప్రారంభమైనప్పటికీ కౌలు రుణార్హత కార్డుల ప్రక్రియ పూర్తికాలేదు. ఎప్పటికి పూర్తిచేస్తారో తెలియడం లేదు. ఈ ఏడాదైనా కౌలురైతులకు బ్యాంకులు పంటరుణాలు అందించే పరిస్థితులు కనిపించడం లేదు. కౌలురైతుల రుణార్హత కార్డుల పంపిణీ త్వరితగతిన పూర్తిచేసి బ్యాంకు రుణాలు అందించాలని కోరుతున్నారు.

తహశీల్దార్‌కు వినతిని అందిస్తున్న నాయకులు

సమస్యలు పరిష్కరించాలని

ప్రయివేటు ఉపాధ్యాయుల ధర్నా

ప్రజాశక్తి - తణుకు రూరల్

కార్పొరేట్, ప్రయివేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న టీచర్లు, అధ్యాపకులు, సిబ్బందికి చట్ట ప్రకారం కనీస వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయని యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా అనంతరం తహశీల్దార్ పిఎన్‌డి.ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్పొరేట్, ప్రయివేటు విద్యాసంస్థల్లో పని చేస్తున్న వారి సమస్యలు పరిష్కరించాలని, జిఒ 1 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, పిఎఫ్, ఇఎస్ఐ, గ్రాడ్యుటీ, బోనస్, ఉద్యోగ భద్రత కల్పించాలని, చట్ట ప్రకారం సెలవులు ఇవ్వాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ కార్పొరేట్, ప్రయివేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న టీచర్లు, సిబ్బంది ఎన్నో చెప్పలేని సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. సిఐటియు నిర్వహించిన సర్వేలో అనేక చట్టవ్యతిరేకమైన అంశాలు గుర్తించామన్నారు. ప్రయివేటు విద్యాసంస్థల్లో కష్టం ఒకరిది, లాభం మరొకరిది అన్నట్టుగా ఉందన్నారు. చట్ట విరుద్ధంగా భారీగా ఫీజులు వసూలు చేసి, అందులో పనిచేస్తున్న వారికి చట్ట ప్రకారం కనీస వేతనం ఇవ్వకపోయినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం రూ.వెయ్యి కోట్లతో సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఏకధాటిగా ఉదయం నుండి సాయంత్రం వరకూ విద్యాసంస్థల్లో ఉండటం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, కార్మిక, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో ప్రతీమూడు నెలలకు ఒకసారి కార్పొరేట్, ప్రయివేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న వారి సమస్యలు అడిగి తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు, చట్టాలు అమలు చేయని వారి స్కూళ్ల గుర్తింపు రద్దు చేయాలని ప్రతాప్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు అడ్డగర్ల అజయ కుమారి, పి.దక్షిణామూర్తి, పట్టణ అధ్యక్షులు ఎన్.ఆదినారాయణబాబు, గార రంగారావు, కడలి వీర్రాజు, కె.కృష్ణవంశీ పాల్గొన్నారు.

పూల'వర్షం'లో.. పోరుకేక..!

సమరోత్సాహంతో ఎన్‌టిఆర్ జిల్లాలోకి ప్రవేశించిన యాత్ర

ప్రజాశక్తి - విజయవాడ, అజిత్ సింగ్‌నగర్

పోలవరం నిర్వాసితులు పోరు కేక మహా పాదయాత్ర సోమవారం సాయంత్రం ఆరు గంటలకు జోరు వర్షంలో ఎన్‌టిఆర్ జిల్లాలోకి ప్రవేశించింది. విజయవాడ రూరల్ మండలం నున్న, గన్నవరం మండలం ముస్తాబాద సరిహద్దు మీదుగా ఎన్‌టిఆర్ జిల్లాలోకి ప్రవేశించిన ఈ యాత్రకు విజయవాడ కండ్రిక వద్ద జిల్లాలోకి ప్రవేశించింది. మహా పాదయాత్ర అక్కడి నుండి విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ డాబా కొట్లు సెంటర్‌కు చేరుకునే సమయంలో పాయకాపురం వద్ద జోరున వర్షం ప్రారంభమైంది అయినా పాదయాత్ర కొనసాగింది. పాదయాత్ర బందంలోని వారు తమ వద్ద ఉన్న గొడుగులు, రైన్ కోట్లు ధరించి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా డాబా కొట్లు సెంటర్ వరకూ కొనసాగించారు. "జిందాబాద్ సిపిఎం...జిందాబాద్ సిపిఎం...మహా పాదయాత్రకు స్వాగతం..." అంటూ యాత్ర పొడవునా నినాదాలు చేశారు. కండ్రిక నుండి ప్రకాష్ నగర్ సెంటర్, పాయకాపురం మీదుగా డాబా కొట్లు సెంటరు వరకు అడుగడుగునా పూలవర్షం కురిపించారు. వందలాది మందితో యాత్ర క్రమశిక్షణాయుతంగా సాగింది. ఎక్కడా ట్రాఫిక్‌కు అంతరాయం కలగనీయకుండా రెండు లైన్లలో క్రమశిక్షణగా బృందం సభ్యులు నడిచారు. పాదయాత్ర ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. నగరంలోని పార్టీ శ్రేణులతోపాటు సిఐటియు, ఐద్వా, ముఠా కార్మిక సంఘం, భవన నిర్మాణ కార్మిక సంఘం, హమాలీ, ఆటో వర్కర్స్ యూనియన్, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, కెవిపిఎస్, ప్రజానాట్యమండలి తదితర ఉద్యోగ కార్మిక సంఘాల నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాదయాత్రకు పెద్దఎత్తున ఎదురేగి పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. యాత్రకు నేతృత్వం వహిస్తున్న వి.శ్రీనివాసరావుకు పూలమాలలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు చేపట్టిన ఈ యాత్రకు పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై,వెంకటేశ్వరరావు (వైవి), సిహెచ్.బాబూరావు, మంతెన సీతారాం, వి.వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు స్వాగతం పలికారు. తెలుగు రైతు గన్నవరం నియోజకవర్గ అధ్యక్షుడు గుంటక సుబ్బారెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు దండు సుబ్రహ్మణ్యం రాజు మద్దతు తెలిపారు. యాత్రలో పాల్గొన్న వారికి చిరు ఆదిత్యం ఇచ్చారు. యాత్రకు ఘన స్వాగతం పలికిన వారిలో సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ తదితరులు ఉన్నారు. అనంతరం డాబా కొట్లు సెంటరులో బహిరంగ సభ జరిగింది.

నేడు యాత్ర ముగింపు - బహిరంగ సభ

హాజరుకానున్న పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు

ఈ మహాపాదయాత్ర మంగళవారం ఉదయం 9 గంటలకు విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ డాబా కొట్లు సెంటరు నుండి ప్రారంభవుతుంది. సింగ్‌నగర్ ఫ్లైవోవర్, ముత్యాలంపాడు గవర్నమెంట్ ప్రెస్ సెంటరు మీదుగా అలంకార్ సెంటరులోని ధర్నా చౌక్ వద్దకు చేరుతుంది. అనంతరం అక్కడ జరిగే బహిరంగ సభతో మహా పాదయాత్ర ముగుస్తుంది. ఈసభలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు ముఖ్య అతిథిగా పాల్గొంటారు.

పట్టాలిచ్చి స్థలాలు చూపకపోవడం దారుణం

కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి క్రాంతిబాబు

ప్రజాశక్తి - భీమవరం

దళితులకు ఇచ్చిన ఇళ్ల పట్టాలకు నేటికీ స్థలాలు చూపించకపోవడం దారుణమని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతిబాబు అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందనలో కెవిపిఎస్ ఆధ్వర్యాన బాధితులతో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సదర్భంగా క్రాంతిబాబు మాట్లాడుతూ జిల్లాలో వీరవాసరం, పాలకోడేరు, భీమవరం మండలాల్లో దళితులకు రెండేళ్ల క్రితం ఇళ్ల పట్టాలిచ్చి నేటికీ స్థలాలు చూపించకపోవడం అన్యాయమన్నారు. కేవలం ప్రచర ఆర్భాటాలకే ప్రభుత్వం పరిమితమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం ఖాళీ స్థలాల్లో ఫొటోలు తీయించి పట్టాలిచ్చి గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. పేదల బతుకులతో ఆటలాడుతున్నారని మండిపడ్డారు. తహశీల్దార్లు కూడా దళితులను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. వీరవాసరం మండలం తోకలపూడిలో దళితులకు చెందిన 11 మంది మహిళలకు కేవలం పట్టాలిచ్చి స్థలాలు ఇవ్వకుండా ఇళ్లు ఎక్కడ కట్టుకోవాలని ప్రశ్నించారు. రెండు రోజుల్లో స్థలాలు చూపించకపోతే పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు శివ, బాధితులు పాల్గొన్నారు.

ధరలు తగ్గించకపోతే గొడౌన్ల ముట్టడి : సిపిఎం

ప్రజాశక్తి - వీరవాసరం

నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని, లేనిపక్షంలో ప్రజలు తిరగబడి గోడౌన్లు ముట్టడించే పరిస్థితులు ఎదుర్కోవాలంటూ ప్రభుత్వాన్ని సిపిఎం హెచ్చరించింది. అంతకంతకూ పెరిగిపోతున్న నిత్యావసర ధరలు తగ్గించాలంటూ సిపిఎం మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నేత జుత్తిగ నరసింహమూర్తి మాట్లాడుతూ నేడు ఉన్న ధరలు రేపు ఉండడం లేదన్నారు. ధరల పెరుగుదలతో పేద, మధ్య తరగతి ప్రజలు బతకలేని పరిస్థితుల కొనసాగుతున్నాయన్నారు. పచ్చిమిర్చి కిలో రూ.140, టమాటాలు రూ.120, అల్లం రూ.250 ఇలా ప్రతి వస్తువు ధరా పెరిగిపోవడంతో ధరా ఘాతంలో ప్రజలు విలవిల్లాడిపోతున్నారని ఆవేదనం వ్యక్తం చేశారు. ఒక పక్క కరెంటు ఛార్జీలకు తోడు నిత్యావసర ధరలతో ప్రజలు ఎలా బతకాలో తెలియడం లేదన్నారు. ఇప్పటికే ఆర్‌టిసి ఛార్జీలు నాలుగు సార్లు పెంచారని, విద్య, వైద్యం ఖర్చులు సామాన్యులకు అందుబాటులో లేవని ఒక భార్యా, భర్తలు బతకాలంటే రోజుకు రూ.363 ఖర్చు చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నాయన్నారు. హోల్‌సేల్ వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తుంటే ప్రభుత్వ అధికారుల ఏంజేస్తున్నారంటూ ప్రశ్నించారు. తక్షణం ధరలు తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ పోతుల మృత్యంజయ, రెడ్డి రామారావు, పాలా కోటేశ్వరరావు, యాళ్లబండి నారాయణమూర్తి, అయినంపూడి బాబూరావు, బొబ్బనపల్లి సూర్యచంద్రరావు, మైగాపుల త్రిమూర్తులు, కొటికల పూడి శ్రీనివాస్, గొట్టుముక్కల శ్యాంబాబులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న సిపిఎం నేతలు

పెనుమంట్రలో పడుతున్న వర్షం

జిల్లాలో పలు చోట్ల వర్షం

ప్రజాశక్తి - ఆచంట

మండలంలో సోమవారం సాయంత్రం ఆకాశం ఒక్క సారిగా మేఘావృతమై ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. పది రోజుల నుంచి ఎండలతో ప్రజలు, చిన్నారులు, వద్దులు అల్లాడిపోయారు. సోమవారం సాయంత్రం వరకూ వేడి తగ్గలేదు. ఈ వర్షంతో ప్రజలు కాస్త ఉపశమనం పొందారు. దీంతో వాతావరణం చల్లబడింది. ఈదురుగాలుల వల్ల విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. మండలంలో ఆచంట, కొడమంచిలి, పెదమల్లం, కోడేరు, కందరవల్లి, కరుగోరుమిల్లి, భీమలాపురం, వల్లూరు, పెనుమంచిలి, ఆచంట వేమవరం తదితర గ్రామాల్లో వర్షం కురవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఆకుమడులు వేసి నీరందక అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఈ వర్షంతో కాస్త ఉపసనం లభించిందని రైతులు చెబుతున్నారు.

పెనుమంట్ర : కొద్ది రోజులుగా వేడి గాలులు వీస్తున్న తరుణంలో సోమవారం మధ్యాహ్నం ఒక్క సారిగా మేఘావృతమై చల్లని వాతావరణంతో మోస్తారు వర్షాలు పడ్డాయి. ముఖ్యంగా మార్టేరు, ఆలమూరు, భట్లమగుటూరు, ఒడూరు, నెలమూరు, వెలగలేరు, బ్రాహ్మణచెరువు, పొలమూరు, పెనుమంట్ర, మాముడూరు, సోమరాజు ఇల్లింద్రపర్రు, గరువు, మల్లిపూడి ఇలా పలు గ్రామాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షం పడింది.

పాలకొల్లు : పాలకొల్లులో సోమవారం సాయంత్రం వర్షం గంటపాటు గట్టిగా పడింది. దీంతో గతవారం రోజులుగా వర్షం కోసం తపిస్తున్న ప్రజలు ఉపసమనం చెందారు. మధ్యాహ్నం వరకూ ఎండ మెండుగా కాసిన వర్షం గట్టిగా పడడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ ధర్నా

ప్రజాశక్తి - ఆకివీడు

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ భారాలు మోపడం సరికాదని, వెంటనే పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలని సిపిఎం పట్టణ కార్యదర్శి కె.తవిటినాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ ఛార్జీల పెంపుదలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్, విద్యుత్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేపట్టారు. అనంతరం ఎఇకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తవిటి నాయుడు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ అదాని అంబానీలకు అప్పగించి ప్రజలపై భారం మోపుతోందన్నారు. కార్యక్రమంలో డోకల రవితేజ, బొడ్డుపల్లి రాంబాబు, గేదెల లావణ్య, బివి.వర్మ, గేదెల రమేష్, జి.రాము పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం: పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు తెలిపారు. సిపిఎం పట్టణ కమిటీ సమావేశం సోమవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో పుట్టా వేణు గోపాలచౌదరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గత నెల కార్యక్రమాలు, రిపోర్టును సిపిఎం పట్టణ కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా అనంతరం కోలుకుంటున్న ప్రజానీకం నెత్తిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరెంట్ ఛార్జీల భారం వేయడాన్ని తీవ్రంగా ఖండించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్‌తో పాటు నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుదలతో సతమతమవుతున్న ప్రజానీకం నెత్తిన విద్యుత్ సంస్కరణలు అమలు పేరుతో కరెంట్ ఛార్జీలు పెంచడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. పెంచిన కరెంట్ ఛార్జీలు తగ్గించాలని, సర్దుబాటు పేరుతో ట్రూఅఫ్ ఛార్జీలు తగ్గించాలని, ప్రజలపై వేస్తున్న విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని సమావేశం తీర్మానించింది. ఈ భారాలను తగ్గించకపోతే రానున్న రోజుల్లో ఆందోళనలు చేపడతామన్ని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశానికి కరెడ్ల రామకృష్ణ, మడకా రాజు, జవ్వాది శ్రీను, శిద్దిరెడ్డి శేషుబాబు, అల్లం పూర్ణిమ, గొల్లు లక్ష్మీ, వర్రి అప్పారావు హాజరయ్యారు.

ఆకివీడు : విద్యుత్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేస్తున్న సిపిఎం శ్రేణులు

తెలుగు ప్రజల ఆరాధ్యుడు ఎస్‌వి.రంగారావు

డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

తన నటనతో ప్రపంచాన్ని మెప్పించిన విశ్వ విఖ్యాత నట చక్రవర్తి ఎస్‌వి.రంగారావు తెలుగువారు కావడం అందరికీ గర్వకారణమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. ఎస్‌వి రంగారావు జయంతి సందర్భంగా స్థానిక హౌసింగ్ బోర్డు ఎస్‌విఆర్ సర్కిల్లోని ఎస్‌వి రంగారావు విగ్రహానికి మంత్రి కొట్టు సత్యనారాయణ సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌విఆర్ నటనకు అదే విదేశీయుడైతే ఆయన నటనకు ఆస్కార్ అవార్డు ఇచ్చి గౌరవించేవారన్నారు. ఏ పాత్రను పోషించడంలో అయినా ఎస్‌వి రంగారావు ఆయనకు ఆయనే సాటన్నారు. ఎస్‌వి రంగారావు జయంతి రోజునే హైమాస్ట్ లైట్లు ప్రారంభించి ప్రజలకు అంకితం చేయడం జరిగిందన్నారు. రంగారావుకు భారతరత్న ఇవ్వాలని కోరుతూ ముఖ్యమంత్రి ద్వారా కేంద్రానికి లేఖ రాయించాలని విన్నవిస్తూ భోగిరెడ్డి రాము మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ కర్రి భాస్కరరావు, కొలుకులూరి ధర్మరాజు, మాజీ జెడ్‌పిటిసి ముప్పిడి సంపత్‌కుమార్, వట్టి బుజ్జి, మున్సిపల్ కమిషనర్ అనపర్తి శామ్యూల్ పాల్గొన్నారు.



పెనుమంట్రలో పడుతున్న వర్షం

పేద విద్యార్థులకు బాసట అమ్మఒడి

ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

ప్రజాశక్తి - నరసాపురం టౌన్

అమ్మఒడి పేద విద్యార్థులకు బాసటగా నిలుస్తోందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. సోమవారం ఎల్‌బి.చర్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన నాలుగో విడత అమ్మఒడి కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నరసాపురం నియోజకవర్గంలో నాలుగో విడత అమ్మఒడి పథకం ద్వారా 18 వేల మంది తల్లుల ఖాతాల్లో 26 కోట్ల రూపాయలు జమ చేశామని వివరించారు. ప్రపంచస్థాయి పోటీని తట్టుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. ప్రభుత్వ విద్యార్థులకు టోఫెల్ పరీక్షల నిర్వహణకు సిద్ధమయ్యారని ఆయన తెలిపారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పోటీపడేలా మార్చి చూపించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఇంతవరకు నియోజకవర్గంలో ఒక్క జూనియర్ కళాశాల కూడా మంజూరు చేయించని గత ప్రభుత్వం, పాలకులు ఈ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదన్నారు. ప్రభుత్వం నరసాపురం నియోజకవర్గంలో నాలుగు జూనియర్ కళాశాలలు, ఆక్వా యూనివర్సిటీ, మెడికల్ కాలేజీ మన ప్రాంతంలోనే మంజూరు చేసినట్లు తెలిపారు. త్వరలోనే ఒక డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయనున్నామన్నారు. ఎంబిసి ఛైర్మన్ పెండ్ర వీరన్న మాట్లాడుతూ ఒక కుటుంబం ఆర్థికంగా స్థిరపడాలంటే అది విద్యతోనే సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆంగ్ల మాధ్యమం చాలా ముఖ్యమన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మామయ్య ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధనకు అవకాశం కల్పించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్‌పిటిసి బి.రాధాకృష్ణ, ఎంఇఒ పి.పుష్పరాజ్యం, హెచ్‌ఎం పి.సత్యనారాయణ, నాయకులు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మఒడి కార్యక్రమంలో మాట్లాడుతున్న విద్యార్థిని

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

ప్రజాశక్తి - పెనుమంట్ర

పరిసర ప్రాంతాల్లో మురుగునీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకుంటే డెంగీని కొంతవరకూ అరికట్టవచ్చని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అనిల్‌కుమార్ తెలిపారు. సోమవారం ఆరోగ్య కేంద్రం ఆవరణలో డెంగీ నివారణ మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఇళ్ల వద్ద మురుగు నీరు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.ప్రదీప్ కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ పి.బి.రామారావు, ఎంపిహెచ్‌ఒ బి.నిర్మలరావు, హెల్త్ అసిస్టెంట్ నాగిలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పాలకొల్లు రూరల్: లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెంగీ నివారణ మాసోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ ప్రతాప్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ ఏడిస్ ఈజిప్ట్ అనే దోమ ద్వారా డెంగీ వస్తుందన్నారు. ఈ వ్యాధి సోకిన వారికి విపరీతమైన జ్వరం, తలనొప్పి, వాంతులు, వికారం తదితర లక్షణాలు ఉంటాయని తెలిపారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, అలాగే ప్లాస్టిక్ కుండీలు, ప్లాస్టిక్ వస్తువుల్లోనూ నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.నవ్యజ్యోతి, డాక్టర్ జి.భవానిప్రసాద్, ఆరోగ్య విస్తరణాధికారులు గుడాల హరిబాబు పాల్గొన్నారు.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి - ఆచంట

అంబేద్కర్ ఆశయ సాధన కోసం విద్యార్థులు కృషి చేయాలని విశ్రాంతి ఉపాధ్యాయులు వర్దనపు నాగేశ్వరరావు అన్నారు. పెనుమంచిలి పంచాయతీ పరిధి వర్దనపు గరువు ప్రాథమిక పాఠశాలలో అంబేద్కర్ పాలకొల్లు సేవాసమితి ఆధ్వర్యంలో విశ్రాంతి ఉపాధ్యాయులు వర్దనపు నాగేశ్వరరావు సమక్షంలో విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, అల్పాహారం సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గంటి బాబూరావు, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ చిట్టూరి దుర్గాప్రసాద్, వార్డు మెంబర్లు వర్దనపు సుశీల, వర్దనపు హరికృష్ణ, మానుకొండ శ్యామ్ పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించండి

ప్రజాశక్తి - పెనుమంట్ర

జగనన్న కాలనీలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని గ్రామసభలో వార్డు సభ్యులు, పాలమూరు పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి శేఖర్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. సోమవారం సర్పంచి కాకర రాజేశ్వరరావు అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడారు. హైస్కూల్ విద్యార్థులు బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మధ్యాహ్న భోజనం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే గ్రామంలో మంచినీటి బోర్లు తరచూ పరిశీలించాలన్నారు. దీనిపై జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని ఇంజినీరింగ్ అసిస్టెంట్ నరసింహ అన్నారు. జగనన్న కాలనీలో ఇతర సమస్యల పరిష్కారానికి వార్డు సభ్యులు ఇచ్చిన నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని శేఖర్‌బాబు అన్నారు. భవిష్యత్తులో హైస్కూల్లో ఏవైనా సమస్యలు వస్తే హెచ్ఎం కమిటీ సమావేశం ఏర్పాటు చేసి పరిష్కరిస్తామన్నారు. మధ్యాహ్న భోజన విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని హెచ్ఎం బి.సరస్వతి బోర్డు సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి కలిదిండి భాస్కర్ సత్యనారాయణ రాజు (దినేష్ రాజు), పవివారు కార్యదర్శి అనిల్ కుమార్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ యశస్విని పాల్గొన్నారు.

స్పందనకు నాలుగు అర్జీలు

ప్రజాశక్తి - ఉండి

స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో మొత్తం 4 అర్జీలు వచ్చినట్లు ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ ఎస్.వీరాస్వామి నాయుడు తెలిపారు. చినపుల్లేరు గ్రామంలో రోడ్ల సమస్యకు సంబంధించి ఒక అర్జీ, ఉండిలో ఇంటి స్థలానికి సంబంధించి ఒక అర్జీ, అర్తమూరు గ్రామంలో పట్టాదారు పాస్ పుస్తకం కోసం ఒక అర్జీ, చెరుకువాడ గ్రామంలో సాగు నీరు సంబంధించిన నారుమడులకు నీరు అందించలేదని ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామ శివారు ప్రాంత రైతులు అర్జీ పెట్టుకున్నట్లు ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ ఎస్.వీరాస్వామినాయుడు తెలిపారు. ఈ అర్జీలకు సంబంధించి అధికారులకు పంపించి సమస్య పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తామని తెలిపారు.

సమర్థవంతంగా జగనన్న సురక్ష

ప్రజాశక్తి - భీమవరం

జగనన్న సురక్ష కార్యక్రమం ప్రత్యేక క్యాంపులను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్, జెసి ఎస్.రామ్ సుందర్ రెడ్డితో కలిసి జగనన్న సురక్ష, గృహనిర్మాణం, మనబడి - నాడు నేడు, జగనన్నకు చెబుదాం, జాతీయ ఉపాధి హామీ పనులు, జలకళ తదితర అంశాలపై మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జగనన్న సురక్ష ప్రత్యేక క్యాంపుల్లో ఎన్ని టోకెన్లు ఇచ్చారు.. వాటి ప్రకారం ప్రజలకు వివిధ ధ్రువపత్రాలు అందజేశారా, వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేశారా మండలాలు, మున్సిపాల్టీల వారీగా జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ప్రత్యేక క్యాంపుల్లో హెల్ప్ డెస్క్, వైద్య శిబిరం, చిన్నపిల్లలకు ఆధార్ నమోదు కేంద్రం తదితర మౌలిక సదుపాయాలు కల్పించి ఏ ఇబ్బందులు కలగకుండా నిర్వహించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌ఒ కె.కృష్ణవేణి, సబ్ కలెక్టర్ ఎం.సూర్యతేజ, డిపిహెచ్ అప్పారావు, అధికారులు పాల్గొన్నారు.

సచివాలయానికి బయోమెట్రిక్ డివైస్‌ల బహూకరణ

ప్రజాశక్తి - గణపవరం

సరిపల్లి సచివాలయానికి స్థానిక హోమియోపతి వైద్యులు దేవరకొండ సుబ్రహ్మణ్యం సోమవారం 15 వేల రూపాయల విలువ చేసే బయోమెట్రిక్ డివైస్‌లు గ్రామ సర్పంచి లక్ష్మీరత్న భవానికి కార్యదర్శి రామాంజనేయులు అందజేశారు. బయోమెట్రిక్ డివైస్‌లు వాలంటీర్లకు ఉపయోగపడతాయన్నారు. సచివాలయానికి బయోమెట్రిక్ డివైస్ అందజేసిన శర్మకు సర్పంచి లక్ష్మీరత్న కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చనుమూరి శివప్రసాద్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

ట్రాక్టర్ కింద పడి యువకుడు మృతి

ప్రజాశక్తి - పోడూరు

ట్రాక్టర్ కిందపడి యువకుడు మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం.. మట్టపర్రు గ్రామానికి చెందిన కొప్పిశెట్టి సాయిప్రసాద్ (24) చేలో నుంచి మట్టిని తరలించే క్రమంలో ట్రాక్టర్‌పైన నిలబడి ప్రయాణిస్తున్నారు. ట్రాక్టర్ చేలో నుంచి గట్టు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు సాయి ప్రసాద్ ట్రాక్టర్ కింద పడడంతో ట్రాక్టర్ ట్రక్కు మీద నుండి వెళ్లింది. దీంతో సాయి ప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎఎస్ఐ కె.నాగేశ్వరరావు తెలిపారు.

వివాహిత అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి - ఉండి

వివాహిత అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎఎస్ఐ ఎ.సూర్యనారాయణ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చిన్నపుల్లేరు గ్రామ శివారు తల్లమ్మచెరువుకు చెందిన తాటిపాక ఏసుమణి జూన్ 15వ తేదీ రాత్రి 12 గంటలకు ఇంటి నుంచి ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయింది, అప్పటి నుండి నేటి వరకూ ఎంత వెతికినా ఫలితం లేదని ఆమె భర్త ఏసుబాబు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ తెలిపారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి - పాలకోడేరు

మోగల్లు శివారు గుత్తులవారిపాలెంలో పాలకోడేరు పోలీసులు సోమవారం పేకాట శిబిరంపై దాడిచేశారు. పేకాటఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.1200 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు.

ప్రజాశక్తి
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈ క్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

నాగేశ్వరరావు మృతి తీరనిలోటు



నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పిస్తున్న నేతలు

ప్రజాశక్తి - భీమవరం

భీమవరం తాలూకా రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు యాతం నాగేశ్వరరావు అకాల మరణం రైస్‌మిల్ వర్కర్స్ యూనియన్, కార్మికులకు తీరనిలోటని, ఆయన పోరాట స్ఫూర్తితో కార్మికుల ఐక్యంగా పోరాడాలని జిల్లా రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి బి.వాసుదేవరావు పిలుపునిచ్చారు. సోమవారం భీమవరం తాలూకా రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో స్థానిక సిఐటియు కార్యాలయంలో సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ 1962లో యూనియన్ ఏర్పాటు చేయడంలో అల్లూరి సత్యనారాయణ, కొల్లా వెంకటరత్నంతో జేమ్స్, యాతం నాగేశ్వరరావు కీలకపాత్ర పోషించారన్నారు. భీమవరం తాలూకాలో 74 రోజులు కార్మికులను సమ్మెలో ఐక్యంగా నిలబెట్టడంలో మంచి కృషి చేశారని తెలిపారు. చివరి వరకూ సిఐటియు జెండా పట్టుకుని కార్మికుల సమస్యలపై పోరాడారని తెలిపారు. నాగేశ్వరరావు జూన్ 25న గుండెపోటుతో మరణించడం సంఘానికి, కార్మికులకు తీరని లోటు అని తెలిపారు. భీమవరం తాలూకా రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కలిపిండి సత్యనారాయణ మాట్లాడారు నాగేశ్వరరావు చనిపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సహాయ కార్యదర్శి కొత్తల సత్యనారాయణ, కె.రమణ, బద్ధి రాము కొండయ్య, కె.వెంకట్రావు, సుధాకర్, నాయుడు పాల్గొన్నారు.

పెన్షనర్ల కార్యాలయానికి ల్యాప్‌టాప్ బహూకరణ

ప్రజాశక్తి - భీమవరం

భీమవరంలోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయానికి హిందీ ఉపాధ్యాయుడు పెన్మెత్స సత్యనారాయణరాజు ప్రోత్సాహంతో విశ్రాంత స్టేట్ బ్యాంకు ఉద్యోగి కలిదిండి వెంకట సత్యనారాయణ రాజు వర్మ తండ్రి నారాయణరాజు జ్ఞాపకార్థం సుమారు రూ.40 వేల విలువైన లాప్‌టాప్‌ను సోమవారం బహూకరించారు. వృద్ధాప్యంలో ఉన్న ఆరోగ్యం సరిగా లేక నడవలేని స్థితిలో ఉన్న విశ్రాంత ఉద్యోగులకు వారి ఇంటి వద్దే డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్స్, ఇకెవైసి, ఫార్మ్ 16 వంటి సేవలు అందించవచ్చని ఉప ఖజానాధికారి రవివర్మ అన్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎన్ఎస్ఎస్.పాల్ సీతారామరాజు మాట్లాడుతూ గతంలోనే హిందీ ఉపాధ్యాయులు ప్రోత్సాహంతో దాతల సహకారంతో కంప్యూటర్, ప్రింటర్, ఐరిష్, థంబ్ వంటి పరికరాలు సమకూర్చుకొని సంఘ కోశాధికారి సూర్యనారాయణ విశ్రాంత ఉద్యోగులకు వివిధ రకాల సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ భాస్కరరావు, సంయుక్త కార్యదర్శి అప్పన సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు కోమల చంద్రరావు, కాలేజీ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు పాండురంగ రాజు పాల్గొన్నారు.

జాప్యం లేకుండా సమస్యలు పరిష్కారం
కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - భీమవరం

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

స్పందనలో వచ్చిన అర్జీలను జాప్యం లేకుండా నాణ్యమైన విధంగా పరిష్కరించాలని అధికార్లను జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ఆదేశించారు. కలెక్టరేట్లో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన 259 వినతులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను గడువులోగా పరిష్కరించే విధంగా జిల్లా, మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. స్పందనలో అందిన అర్జీలను రీఓపెన్ కాకుండా స్పష్టతతో పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్‌సుందర్ రెడ్డి, డిఆర్ఒ కె.కృష్ణవేణి, జిల్లా పంచాయతీ శాఖ అధికారి జివికె.మల్లికార్జునరావు, జిఎస్‌డబ్ల్యుఒ కెసిహెచ్.అప్పారావు, డిఎస్‌పి బి.శ్రీనాథ్, ట్రెయినీ డిప్యూటీ కలెక్టరు దేవరకొండ అఖిల పాల్గొన్నారు.

భీమవరంరూరల్ : స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూల నుండి పలు సమస్యలపై 15 ఫిర్యాదులు వచ్చాయని జిల్లా ఎస్‌పి యు.రవిప్రకాష్ తెలిపారు. వీటిలో వరకట్నం, సరిహద్దు తగాదాలపై ఫిర్యాదులు ఎక్కువ ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ ఫిర్యాదులన్నింటిపైనా సత్వరమే చట్ట ప్రకారం విచారణ జరిపి, ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు.

మృతుల కుటుంబాలకు ఎంఎల్‌ఎ పరామర్శ

ప్రజాశక్తి - వీరవాసరం

మండలంలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్ సోమవారం పరామర్శించారు. ఉత్తరపాలెం వైసిపి క్రియాశీలక నాయకులు కోడి అప్పారావు భార్య తులసీరత్నం అనారోగ్యంతో మృతి చెందడంతో అప్పారావును ఎంఎల్‌ఎ పరామర్శించారు. అదే విధంగా కర్రి రవికుమార్ తల్లి వృద్ధాప్య భారంతో చనిపోవడంతో రవికుమార్ కుటుంబాన్ని ఎంఎల్‌ఎ పరామర్శించారు. ఆయన వెంట ఎఎంసి ఛైర్మన్ కోటిపల్లి బాబు, వ్యవసాయ సలమండల ఛైర్మన్ గొలగాని సత్యనారాయణ, భీశెట్టి కోటేశ్వరరావు, నాగరాజు శ్రీనివాసరాజు, మానుకొండ ప్రదీప్‌కుమార్, పంజా సురేష్ ఉన్నారు.

మానవత నూతన అధ్యక్షులుగా శ్రీనివాస్ ప్రమాణం

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లులో స్వచ్ఛంద సంస్థలు ఒకదానికొకటి పోటీపడి పనిచేయడం సంతోషమని ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు, మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్ చెప్పారు. పాలకొల్లు మానవతా నూతన అధ్యక్షుడిగా ముత్యాల శ్రీనివాస్ ఆదివారం రాత్రి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యదర్శిగా పిఎస్ ప్రతాప్‌రాజు, కోశాధికారిగా మద్దాల వాసు బాధ్యతలు చేపట్టారు. ఈ వేడుకల్లో జిల్లా అధ్యక్షులు రామిశెట్టి గంగాధర్‌రావు, గుణ్ణం నాగబాబు, కెవి కృష్ణవర్మ పాల్గొన్నారు.

ఉత్తమ డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా సల్మాన్ ఖాన్

ప్రజాశక్తి - గణపవరం

గణపవరం పిహెచ్‌సిలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేస్తున్న ఎస్‌కె సల్మాన్ ఖాన్‌కు ఉత్తమ డేటా ఆపరేటర్ అవార్డును సోమవారం కేంద్రంలో డాక్టర్ సంతోష్ నాయుడు అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ నాయుడు మాట్లాడుతూ సల్మాన్‌ఖాన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు ఫ్యామిలీ డాక్టర్ రిపోర్టులు ఎప్పటికప్పుడు అందించడం జరుగుతుందని చెప్పారు. ఆయన సేవలకు జిల్లా అరబిందో సంస్థ ఉత్తమ డేటా ఆపరేటర్‌గా అవార్డు అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్మయి, సిహెచ్ఒ జాలాది విల్సన్‌బాబు, హెల్త్ అసిస్టెంట్లు జి.శ్రీనివాసు, ఎ.కృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా వెంకటావధాని జయంతి

ప్రజాశక్తి - ఉండి

తెలుగు సాహితీ ఉద్యమానికి ప్రాణం పోసిన దివాకర్ల వెంకటావధాని సాహితీ ప్రపంచంలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని కవి, పండితులు ఇందుకూరి లక్ష్మీపతి రాజు అన్నారు. వెంకటావధాని 112 వ జయంతి ఆయన స్వగ్రామం యండగండిలో దివాకర్ల సాహితీ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు, కవి పండితులు, అవధాని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దివాకర్ల సాహితీ సంస్థ అధ్యక్షులు చెరుకువాడ అప్పల రామకృష్ణ వర్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పండితులు ఇందుకూరి లక్ష్మీపతి రాజు మాట్లాడారు. జన్మభూమిపై ఎనలేని ప్రేమ చూపిన మహనీయులు తిరుపతి శాస్త్రి వెంకటావధాని అన్నారు. చెరుకువాడ అప్పల రామకృష్ణ వర్మ, ప్రముఖ వ్యాపారవేత్త చామర్తి లక్ష్మణరావు మాట్లాడుతూ తమ గ్రామానికి తరతరాల ఖ్యాతిని నింపిన మహనీయులు దివాకర్ల వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచి వేగేశ్న రామరాజు, ఎండగండి కోపరేటివ్ రూరల్ బ్యాంక్ కార్యదర్శి చెరుకువాడ రవికుమార్, మాజీ ఉపసర్పంచి కన్నా శివన్నారాయణ పాల్గొన్నారు.

సహకార ఉద్యోగుల పట్ల చిన్నచూపు తగదు
కలెక్టరేట్ వద్ద ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి - భీమవరం

ధర్నా చేస్తున్న సహకార సంఘం ఉద్యోగులు

ఎన్నో సమస్యల మధ్య సతమతమవుతున్న సహకార రంగ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం చిన్న చూపు చూడడం తగదని సహకార రంగ సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ విమర్శించారు. వివిధ సమస్యలపై దపదపాలుగా గతంలో ఆందోళన చేపట్టినప్పటికీ ప్రభుత్వం ఎటువంటి చర్యలూ తీసుకోకపోవడమే దీనికి నిదర్శనం అన్నారు. తక్షణం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల్లో 50 శాతం షేర్లను ప్రయివేటుకు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వ విధానాన్ని విరమించుకోవాలని లేనిపక్షంలో సహకారరంగ ఉద్యోగులు తమ సత్తా చాటుతారని హెచ్చరించారు. కో - ఆపరేటివ్ సొసైటీలను ప్రయివేటీకరించాలనే విధానాన్ని నిరసిస్తూ, జిఒ నంబర్ 36 ప్రకారం వేతనాలు పెంచాలని, రైతు భరోసా కేంద్రాలను సొసైటీల్లో విలీనం ఆపాలని తదితర డిమాండ్లతో జిల్లా సహకార రంగ ఉద్యోగులు, సిబ్బంది కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద టెంట్ ఏర్పాటు చేసుకుని జిల్లా సహకారంగా ఉద్యోగులంతా బైఠాయించి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎండను సైతం లెక్కజేయకుండా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభకు జిల్లా అధ్యక్షులు పి.విజయభాస్కర్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ ప్రసంగించారు. సహకార ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ వివక్ష చూపుతోందని విమర్శించారు. వివిధ సమస్యలపై గతంలోనే ఆందోళన చేపట్టినా ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. తక్షణం సహకార రంగ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి గోపాలన్ మాట్లాడుతూ సహకార రంగ ఉద్యోగులకు సిఐటియు వెన్నుదన్నుగా ఉంటుందన్నారు. పాలకుల విధానాల వల్ల ఇప్పటికే సహకార సంఘాలు నిర్వీర్యంగా, సిబ్బంది జీతాలు కూడా ఇవ్వలేని స్థితిలో ఉన్నాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు ఇతర చేతివృత్తుల వారికి సబ్సిడీపై అందించే సౌకర్యాలను పాలకులు తొలగించారన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, క్రాప్ లోన్స్ వంటివి అమలు చేస్తూ రైతాంగానికి ఉపయోగపడే విధంగా సహకార సంఘాలు అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రశాంతికి సమస్యలతో కూడిన వినపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కన్వీనర్ నరసింహరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కష్ణశాస్త్రి, కోశాధికారి పెద్దిరాజు, సిఐటియు జిల్లా నాయకులు ఆంజనేయులు, వివిధ సొసైటీల ఉద్యోగులు పాల్గొన్నారు.

మోటార్ సైకిళ్ల ప్రదర్శన

మొగల్తూరు: మొగల్తూరులోని బండి ముత్యాలమ్మ మోటార్ సైకిల్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ మెకానిక్ డేను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కోసి ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ద్విచక్ర వాహనాలతో ప్రదర్శన చేశారు. అనంతరం నరసాపురం ఆర్‌డిఒ కార్యాలయానికి ప్రదర్శనగా వెళ్లారు. ఆయా కార్యక్రమాల్లో సంఘం మండల అధ్యక్షుడు రాంబాబు, కార్యదర్శి మారెళ్ల ముత్యాలరావు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

మాతి మరియమ్మ, భర్త: బలరామ్ అను నేను నా యొక్క పాస్‌పోర్టు పోయినది. పెనుమంట్ర నుండి ఆటోలో మార్టేరు వస్తుండగా నా యొక్క పాస్‌పోర్టు పోయినది. పాస్‌పోర్టు నెంబరు **L7692246** గల పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

అడ్రస్:
మాతి మరియమ్మ
భర్త: బలరామ్, పెనుమంట్ర మండలం
పశ్చిమగోదావరి జిల్లా
పిన్‌కోడ్: 534124
సెల్: 7287843987

పాస్‌పోర్టు పోయినది

పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం పట్టణం, రెస్ట్ హౌస్ రోడ్డు, డోర్ నెంబర్: 21-10-19, విజయవలక్ష్మి నగర్, శంకరమఠం ఎదురుగా ఇంటిలో నివాసం ఉంటున్న కోరుకొండ శివయ్య, S/o. నరసింహమూర్తి కు చెందిన ఒరిజినల్ పాస్‌పోర్టు నెం. **F0682835** పోయినది. ది. 05-05-2023వ తేదీన ఒక కవర్‌లో నా పాస్‌పోర్టు పెట్టుకుని రెస్ట్ హౌస్ రోడ్డు నుండి భీమవరం తహశీల్దార్ వారి కార్యాలయానికి ద్విచక్ర వాహనం మీద వస్తుండగా మార్గం మధ్యలో పడిపోయినది. ఎవరికైనా దొరికినచో ఈక్రింది ఫోన్ నెంబర్‌కు తెలియజేయగలరు.

సెల్: 9866518495

సాయిబాబా ఆలయాలు కిటకిట

ప్రజాశక్తి - మొగల్తూరు

మండలంలో సాయిబాబా ఆలయాల వద్ద అన్న సమారాధన చేశారు. సోమవారం గురు పౌర్ణమిని పురస్కరించుకుని మొగల్తూరు, రామన్నపాలెం, కెపి.పాలెం, పేరుపాలెం, కాళీపట్నం, తదితర గ్రామాలలో ఉన్న సాయి బాబాకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.

ఉండి : గురుపౌర్ణమి సందర్భంగా మండల వ్యాప్తంగా సాయిబాబా ఆలయాలకు యాత్రికులు పోటెత్తారు. సోమవారం ఉండి కొత్తపేటలోని దత్తసాయి మందిరంలో వెలివర్రు గ్రామానికి చెందిన ముదునూరి రంగరాజు దంపతులచే సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి అఖండ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్‌ఎ మంతెన రామరాజు మాట్లాడారు.

కాళ్ల : సీసలిలో షిరిడీ సాయిబాబా ఆలయంలో సోమవారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ట్రస్టు బోర్డ్ ఛైర్‌పర్సన్ తోరం అనంతలక్ష్మి సత్యవతిదేవి ఆధ్వర్యంలో యాత్రికులు 3 వేల కలశాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో పనిచేసే 250 మంది సేవకుల పిల్లలకు ఎల్‌కెజి నుంచి పీజీ వరకూ చదువుకునే పిల్లలందరికీ మూడు లక్షల విలువైన మెరిట్ స్కాలర్ షిప్ అందజేశారు. అనంతరం మేడేపల్లి మల్లికార్జునరావు - పావని దంపతుల ఆర్థిక సహకారంతో అఖండన సమారాధన నిర్వహించారు.

పాలకొల్లు : పెద సాయిబాబా ఆలయానికి గురుపౌర్ణమి సందర్భంగా యాత్రికులు పోటెత్తారు. ఈ సందర్భంగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం ప్రసాద వితరణ పెద్ద ఎత్తున నిర్వహించారు. ఆలయ ఇఒ యాళ్ల సూర్యనారాయణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

In The Court Of The 3rd Additional Distirct Judge at Kakinada :: (MACT)
M.V.O.P.No. 87/2020

Between:
Bagu Sri Vijaya and Others ...*Petitioners*
AND
Kakarla Srinivasa Rao @ Srinivas and Others ...*Respondents*

TO: *R-1:* Kakarla Srinivasa Rao @ Srinivas, S/o. Satyanarayana, Private Employee, R/o. D.No. 26-156, Ballavari Street, Cherukuwada Village, Penugonda Mandalam, West Godavari District.

పై నెంబరు పిటీషనులో 1వ రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.14-07-2023వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై పిటీషను మీకు పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

డి.సుబ్రహ్మణ్యం
వి.వి.వి.ఎస్.ఎల్.కిరణ్,
ఎం.ధనుంజయరావు
అడ్వకేట్స్, భానుగుడి జంక్షన్, కాకినాడ. సెల్: 98497 15132

CHANGE OF NAME

I, NAIMA SULTHANA BAIG, W/o. Asudulla Baig, Female, Aged about 45 years, R/o. H.No. 7A-11-12/2, Near Clock Tower, Old Vegetables Market, Opp. Meda Badi, Eluru-534001, Eluru District, A.P. Do hereby solemnly affirm and state as follows. I submit that changing my name from **NAYEEMA SULTANA (Old Name) to NAIMA SULTHANA BAIG (New Name), W/o. Asudulla Baig.** Hence Forth Iam being called as **NAIMA SUTHANA BAIG (New Name)** for all Purposess. The above facts are ture and correct and I have not concealed or misrepresented any facts. I may be held responsible by all things /consequences that may be arise because of the above concerned.

NAIMA SULTHANA BAIG
Cell: 90633 98222

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత

ఆకివీడు: మండలంలోని దుంపగడప డిగ్రీ కళాశాలలో నైపుణ్య శిక్షణ కార్యక్రమంలో భాగంగా త్వరలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి శిక్షణ ప్రారంభించినట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి కృష్ణారెడ్డి వివరించారు. గత రెండు నెలలుగా కళాశాలలో కుట్టు మిషన్, ఎలక్ట్రీషియన్ అంశాలలో పుణ్య శిక్షణ అందించి శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సోమవారం సాయంకాలం కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుజాత అధ్యక్షతన జరిగిన శిక్షణ ముగింపు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రణాళిక అభివృద్ధి కమిటీ కార్యదర్శి డాక్టర్ పిబి.కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో నైపుణ్య శిక్షణ సంస్థ నిర్మాణానికి రూ.80 కోట్లు మంజూరయ్యాయన్నారు. జిల్లా ఉద్యోగ కల్పన శాఖ అధికారి ఎంఎల్.కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నేషనల్ కెరియర్ సర్వీస్ ద్వారా విద్యార్థులు తమ పేరు నమోదు చేసుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలన్నారు. కార్యక్రమంలో సాంకేతిక సలహాదారు దాసరి సత్యనారాయణ, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు గోంట్లా కృష్ణమూర్తి, కార్యదర్శి నేరెళ్ల చెంచయ్య, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్‌రాయ్, జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పేరు మార్పు ప్రకటన

చనుమూరి రామచంద్రం (కొత్త పేరు), తండ్రి: చనుమూరి అవతారం. గతంలో నా పేరు **చలుమురి రామచంద్రం** (పాత పేరు), తండ్రి: చలుమురి అవతారం, డోర్ నెం. 7-172/1, మాముడూరు గ్రామం, పెనుమంట్ర మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ నందు నివసించుచున్నాను. ఇప్పుడు నా పేరును **చలుమురి రామచంద్రం (పాత పేరు),** తండ్రి: చలుమురి అవతారం నుండి **చనుమూరి రామచంద్రం (కొత్త పేరు),** తండ్రి: చనుమూరి అవతారం గా మార్చుకున్నాను. ఈ రోజు నుండి తదుపరి అన్ని లావాదేవీల కోసం నా కొత్త పేరును ఉపయోగించవలెను.

చనుమూరి రామచంద్రం
సెల్: 9676263210

In the Court of the VIIth (Family) Addl. District Judge, Eluru, W.G.Dt.,
A.S. 75/2016

Between:
Mir Ishaik Ali ...*Applicants*
Vs
Kandula Lakshmana Rao (died) and Others ...*Respondents*

R-41: Smt. Kandula Govardhanamma, W/o. late Kandula Lakshmana Rao, R/o. D.No. 6-B2-56, West Godavari District, Eluru, Eluru JCJC.
R-42: Smt. Sidde Kalpana, W/o. Nageswara Rao, R/o. Near Hanuman Temple, Hanuman Junction, Krishna District, Gannavaram JCJC.

పై నెంబర్ గ్రంధములో O.S. 1091/2001 Ist Addl. Junior Civil Judge, Eluru కోర్టు వారు Pass చేసిన Judgement and Decree పైన పై Appeal దాఖలు చేసియున్నారు. సదరు Appeal లో మీకు (R41, R42) ఏమైన అభ్యంతరము ఉన్న యెడల **ది. 10-7-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు గాని, మీ అడ్వకేట్ ద్వారా గాని హాజరు అయ్యి ఆక్షేపణలను తెలియజేసుకొన వలెను. లేని యెడల పరోక్షంగా Order Pass చేయబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

P.B.NARASIMHA MURTHY
Advocate, Eluru
Cell: 9848143125

ప్రకటన
In the Court of the Hon'ble Senior Civil Judge, Tadepalligudem
H.M.O.P. No. 154/2022

Between:
Sri Jana Nageswara Rao ...*Petitioner*
AND
Smt. Jana Savitri ...*Respondent*

To:
Smt. Jana Sivitri, W/o. Nageswara Rao, D/o. Veeramalla Sattemma, aged 40 years, Hindu, Female, R/o. D.No. 14-2, Donthavaram Village, Vungutur Mandal.

పై నెంబరు గల విడాకుల కేసులో పైన తెలిపిన గౌరవ కోర్టు వారు మీకు సమన్లు జారీ చేసి మిమ్ముల్ని కోర్టుకు హాజరు కావాలని ఆదేశించినప్పటికి, సదరు సమన్లను మీరు తీసుకోనందు వలన పైన తెలిపిన గౌరవ కోర్టు వారు ప్రత్యామ్నాయంగా ఈ పేపరు ప్రకటన ద్వారా సమన్లను మీకు సర్వీసు చేయమని ఆదేశించి యున్నారు. అందువలన మీకు తెలుపునది ఏమనగా పై నెంబరు కలిగిన విడాకుల కేసు ది. 20-07-2023వ తేదీకి వాయిదా పడి యున్నది. ఆ దినమున అనగా **ది. 20-07-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పైన తెలిపిన గౌరవ కోర్టు వారి ముందు తప్పనిసరిగా హాజరు కావలెను. ఆవిధంగా హాజరు కాని యెడల గౌరవ కోర్టు వారు మిమ్ముల్ని ఎక్స్ పార్టీ చేసి మీకు వ్యతిరేకంగా తీర్మానించెదరని యింధు మూలముగా మీకు తెలుపడమైనది.

(By Order of Hon'ble Senior Civil Judge at Tadepalligudem in I.A. No. 644/2023, Dt. 15-06-2023)

Tadepallitgudem
Dt.03-7-23
P.PADMAVATHI
Advocate, Tadepalligudem

మహారాజశ్రీ 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు
యం.వి.ఓ.పి. నెం. 125/2021

బిట్వీన్:
పొట్లూరి అమ్మాజీ మరియు 3గురు ఇతరులు **-పిటీషనర్స్**
మరియు
మహమ్మద్ దిల్ షాద్ మరియు ఇద్దరు ఇతరులు **-రెస్పాండెంట్స్**

1వ రెస్పాండెంట్: మహమ్మద్ దిల్ షాద్, తండ్రి: ఆమరుద్దీన్, ముస్లిం, మగ, వయస్సు 32 సం॥లు, లారీ డ్రైవర్, అడ్రసు: బబితపూర్ విలేజ్, బస్నత్‌పూర్ తానా, శివాన్ అస్ట్రిచ్, కావసపూర్ పోస్ట్, బీహార్ రాష్ట్రం.

పై నెంబరు గ్రంథములో మీరు 1వ రెస్పాండెంట్ అయి వున్నారు. మేము కోర్టు ద్వారా మీకు ఎన్నిసార్లు సమన్లు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందువలన శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం పత్రికాముఖంగా తెలియ జేయునది ఏమనగా, **ది. 28-7-2023వ తేదీన** పై నెంబరు గ్రంథములో శ్రీ కోర్టు వారు యెదుట మీ హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. కావున ఆరోజు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గాని, లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల సదరు పై నెంబరు గ్రంథము మీ యొక్క పరోక్షంగా విచారించబడును.

మాగంటి లక్ష్మణ్‌కుమార్
కె.వి.యస్.సోమయాజి
న్యాయవాదులు, ఏలూరు
సెల్: 9440111747